RNI NO. APTELL/ 2006/18110

ప్రతి అక్షరం... ప్రజల పక్షం....

# ప్రజాగళం

తెలుగు దినపత్రిక

నిజామాబాద్ సంపుటి : 20 సంచిక : 268 గురువారం 13 ఆగష్టు 2026 పబ్లిషర్ : కొక్కు రవికుమార్ పేజీలు :4 రూ॥1/- krk7018@gmail.com

## తెలంగాణ పోలింగ్ కేంద్రాల సంఖ్య పెంపు.

తెలంగాణరాష్ట్రంలో ఓటర్ల సౌకర్యాన్ని మెరుగుపరచడం, పోలింగ్ ప్రక్రియను మరింత పారదర్శకంగా మార్చడమే లక్ష్యంగా ఎన్నికల కమిషన్ (ఈసీ) కీలక అడుగు వేసింది. రాష్ట్రవ్యాప్తంగా పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ ప్రక్రియకు ఈసీ అధికారికంగా ఆమోదముద్ర వేసింది. ఓటర్లకు సులువుగా అందుబాటులో ఉండేలా, పోలింగ్ రోజు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండేలా అవసరమైన ప్రాంతాల్లో నూతన కేంద్రాలను ఏర్పాటు చేస్తూ తుది నిర్ణయం తీసుకుంది.

## కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలకు బ్రేక్..

తెలంగాణలో అమలు అవుతున్న కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలకు హైకోర్టు బ్రేక్ వేసింది. ఈ పథకాలకు చట్టబద్ధత లేదంటూ దాఖలైన పిటిషన్‌పై విచారణ జరిపిన ధర్మాసనం.. మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. కేవలం ప్రభుత్వ ఉత్తర్వుల ఆధారంగా అమలు చేస్తున్నారని పిటిషన్ దాఖలైంది. గతంలో కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేయాలని కోర్టు ఆదేశించినప్పటికీ ప్రభుత్వం స్పందించలేదని పిటిషనర్ కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఈ నేపథ్యంలోనే తదుపరి విచారణను 4 వారాలకు వాయిదా వేసింది.



## కేపీహెచ్‌బీ ప్రైమ్ లొకేషన్‌లో

# ఇందిరమ్మ ఫ్లాట్లు

హైదరాబాద్ నగరంలోని అత్యంత ఖరీదైన కేపీహెచ్‌బీ ప్రాంతంలో పేదల కోసం ఇందిరమ్మ ఇళ్ల టవర్స్ నిర్మాణానికి ప్రభుత్వం అడుగులు వేస్తోంది. హౌసింగ్ బోర్డు చరిత్రలో ఎనభై ఏళ్ల నుంచి ఇప్పటివరకు ఇలాంటి టవర్స్ నిర్మించడం ఇదే మొదటిసారి కావడం విశేషం. మలేషియన్ టౌన్‌షిప్ ఎదురుగా ఉన్న హౌసింగ్ బోర్డు స్థలంలో ఈ భారీ టవర్లను నిర్మించనున్నారు. ఒక్కో టవర్‌కు పది కోట్ల ఎనభై లక్షల రూపాయల చొప్పున మొత్తం నాలుగు టవర్లకు నలభై మూడు కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నారు. ఏడాదిలోపే ఈ పనులన్నీ పూర్తి చేసి లబ్ధిదారులకు అందించాలని అధికారులు లక్ష్యంగా పెట్టుకున్నారు. ఫేజ్ వంద మరియు రెండు కింద సుమారు ఐదు ఎకరాలకు పైగా భూమిని కేటాయించి మొత్తం వెయ్యి ఎనిమిది ఇళ్లను ఒకే ప్రాంతంలో కట్టనున్నారు. ఈ ప్రతిష్టాత్మక పథకం కింద బహిరంగ మార్కెట్లో అరవై లక్షల రూపాయల విలువ చేసే ఖరీదైన ఫ్లాట్లను ప్రభుత్వం కేవలం ఆరు లక్షల రూపాయలకే అందిస్తోంది. లబ్ధిదారులకు ఎటువంటి రిజిస్ట్రేషన్ ఖర్చులు లేకుండా ఉచితంగానే రిజిస్ట్రేషన్ చేయనున్నారు. దరఖాస్తు చేసుకునే వారు ఎలాంటి కుల ధ్రువీకరణ పత్రాలు లేదా ఆదాయ సర్టిఫికెట్లు ఇవ్వాల్సిన అవసరం లేదు. సెలవు దినాలను దృష్టిలో ఉంచుకొని దరఖాస్తు గడువును ఈ నెల పదహైదు వరకు పొడిగించారు. ఒకవేళ ఇచ్చిన మాట ప్రకారం ఏడాదిలోపు ఇళ్లను నిర్మించి ఇవ్వలేకపోతే దరఖాస్తుదారులు చెల్లించిన పది వేల రూపాయల ధరావతు ఫీజును తిరిగి వాపస్ ఇస్తామని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ నెలాఖరు నాటికి లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ పూర్తి కానుంది.

## కేబీఆర్ పార్క్ చుట్టూ కొత్త ఫ్లైఓవర్లు

హైదరాబాద్ నగరంలో ఎంతో రద్దీగా ఉండే KBR పార్కు చుట్టూ ట్రాఫిక్ సమస్యలను పూర్తిగా తొలగించేందుకు ప్రభుత్వం హెచ్-సిటీ ప్రాజెక్టును అత్యంత వేగంగా ముందుకు తీసుకువెళ్తోంది. జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, పంజాగుట్ట అలాగే ఫిల్మ్ నగర్ ప్రాంతాలలో ప్రయాణించే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఈ అభివృద్ధి పనులను చేపట్టడం జరుగుతోంది. కోర్టు కేసులు మరియు భూసేకరణ వంటి అడ్డంకులను దాటుకుంటూ జీహెచ్‌ఎంసీ అధికారులు ఇంజనీరింగ్ పనులను మరింత వేగవంతం చేశారు. ఈ ప్రాజెక్టు ద్వారా మొత్తం ఏడు ప్రధాన కూడళ్ల వద్ద పద్నాలుగు కీలక నిర్మాణాలను పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఇందులో ఆధునిక ఫ్లైఓవర్లతో పాటు అండర్‌పాస్‌ల నిర్మాణాలు కూడా ఉన్నాయి. ప్రాజెక్టు అంచనా వ్యయం వెయ్యి తొంభై కోట్ల రూపాయలు కాగా నిర్మాణ పనులకు ఆరు వందల తొంభై తొమ్మిది కోట్లకు పైగా కేటాయించారు. భూసేకరణ భారాన్ని తగ్గించే దిశగా తక్కువ స్థలంలో త్వరగా పూర్తయ్యే ఉక్కు వంతెనల నిర్మాణానికి అధికారులు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారు. ప్రభుత్వ భూములను మొదటగా స్వాధీనం చేసుకుంటూ ప్రైవేటు ఆస్తుల యజమానులతో కూడా తగిన చర్చలు జరుపుతున్నారు. కేవలం రెండేళ్ల వ్యవధిలో ఈ మొత్తం ప్రాజెక్టును పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులు ప్రణాళిక సిద్ధం చేశారు.

## జెన్‌జీకి మోదీ సీరియస్ మెసేజ్..

# అడ్డదారులు వద్దు.. బలైపోతారు..



**అడ్డదారులు ఎంచుకుంటే తీవ్ర నష్టం.**
**రీల్స్ విడిచి మహనీయులను చదవండి.**
**ప్రతిభతో కెరీర్‌పై దృష్టి పెట్టండి.**

మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ఆత్మకథ »**Triumph of the Indian Republic: My Life, My Strugglesµ** పుస్తకావిష్కరణ వేడుక ఢిల్లీలో వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రధాని నరేంద్ర మోదీ , నేటి వేగవంతమైన డిజిటల్ యుగంలో పయనిస్తున్న జెన్‌జీ యువతను ఉద్దేశించి సంచలన వ్యాఖ్యలు చేశారు. సాంకేతికత పెరిగిన ఈ రోజుల్లో యువత తమ లక్ష్యాలను సాధించడానికి ఎంచుకుంటున్న మార్గాలు, వారి ఆలోచనా దృక్పథంపై మోదీ ప్రత్యేకంగా దృష్టి సారించారు. జీవితంలో వేగంగా ఉన్నత స్థానాలకు చేరుకోవడానికి అడ్డదారులు వెతికితే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని ప్రధాని స్పష్టం చేశారు. రైల్వే స్టేషన్లలో తరచూ కనిపించే ‘‘ూ ఒష్ట్రశీ‌ఏబ్ ఒఅశ్రీశ్రీ ఏబ్ ఎశీబ ఒష్ట్రశీ’ అనే హెచ్చరిక బోర్డును ఈ సందర్భంగా ఆయన ఉదాహరణగా చెప్పారు. సమయం ఆదా చేసుకోవడానికి ఫుట్‌బ్రిడ్జ్ వాడకుండా రైలు పట్టాలు దాటే ప్రయత్నం చేయడం ఎంత ప్రమాదకరమో, కెరీర్‌లో అనుసరించే అడ్డదారులు కూడా అంతే ముప్పు తెస్తాయని హెచ్చరించారు. రీల్స్, ఇన్‌ఫ్లుయెన్సర్ల భ్రమల్లో పడకుండా మహనీయుల ఆత్మకథలు చదివి ప్రేరణ పొందాలని పిలుపునిచ్చారు.

# కలెక్టరేట్‌లో వీధి కుక్కల బెడద..

## సందర్శకుల్లో భయాందోళన..!




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో వీధి కుక్కల సంచారం రోజురోజుకూ పెరుగుతుండటంతో సందర్శకులు ఆందోళనకు గురవుతున్నారు. వివిధ ప్రభుత్వ సేవలు, అధికారులను కలిసేందుకు ప్రతిరోజూ వందలాది మంది ప్రజలు కలెక్టరేట్‌కు వస్తుంటారు. అయితే కార్యాలయ ప్రాంగణంలో కుక్కలు గుంపులుగా స్వేచ్ఛగా తిరుగుతుండటంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని ప్రజలు భయపడుతున్నారు. కలెక్టరేట్ ప్రధాన ద్వారాలు, పార్కింగ్ ప్రాంతాలు, కార్యాలయాల సమీపంలో కుక్కలు సంచరిస్తున్నట్లు సందర్శకులు చెబుతున్నారు. కొన్నిసార్లు అవి పరస్పరం పోట్లాడుకుంటూ పరుగులు తీయడం, వాహనదారులను వెంబడించడం వంటి ఘటనలు జరుగుతున్నాయని పేర్కొంటున్నారు. చిన్నపిల్లలు, వృద్ధులు, మహిళలు కుక్కలను చూసి భయంతో దూరంగా వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవలి కాలంలో జిల్లాలోని పలు ప్రాంతాల్లో వీధి కుక్కల దాడులు, కాట్ల ఘటనలు చోటుచేసుకుంటున్న నేపథ్యంలో కలెక్టరేట్ వంటి అత్యంత రద్దీ ప్రదేశంలో ఈ పరిస్థితి మరింత ఆందోళన కలిగిస్తోంది. కుక్కల బెడదను నియంత్రించడంతో పాటు ప్రాంగణంలో పరిశుభ్రతను మెరుగుపరచాలని ప్రజలు కోరుతున్నారు. ఆహార వ్యర్థాలు, చెత్తాచెదారం అందుబాటులో ఉండటం వల్ల కుక్కలు అక్కడే గుమికూడుతున్నాయనే అభిప్రాయాలు కూడా వ్యక్తమవుతున్నాయి. ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని సంబంధిత అధికారులు తక్షణమే స్పందించాలని సందర్శకులు కోరుతున్నారు. కుక్కల నియంత్రణకు నిబంధనల ప్రకారం చర్యలు చేపట్టడంతో పాటు, కలెక్టరేట్ ప్రాంగణంలో పారిశుధ్య నిర్వహణను పటిష్టం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు. అధికారులు సమస్యను త్వరగా పరిష్కరించి ప్రజలకు భయరహిత వాతావరణం కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు.

# చర్చకు సిద్ధం అమిత్‌షా

## – ‘ఉపన్యాసాల’పై ఆసక్తి లేదు
## – రాహుల్ గాంధీ కౌంటర్





న్యూఢిల్లీ : పార్లమెంటు ఆవరణలో బుధవారం కేంద్ర హోంమంత్రి అమిత్‌షా, లోక్‌సభ ప్రతిపక్ష? నేత రాహుల్ గాంధీ మీడియా వేదికగా సవాళ్లు విసురుకున్నారు. చర్చకు సిద్ధమని, సమాధానమిస్తానని అమిత్‌షా ప్రకటించగా.. అమిత్ షా ఉపన్యాసం పట్ల తమకు ఆసక్తి లేదని రాహుల్ కౌంటరిచ్చారు. పార్లమెంటులో ఏ ప్రశ్నకైనా సమాధానమిచ్చేందుకు సిద్ధంగా ఉన్నానని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ప్రకటించారు. బుధవారం ఆయన పార్లమెంటు ఆవరణలో మీడియాతో మాట్లాడారు. నీట్ అంశానికి సంబంధించిన విద్యార్థుల నిరసనలు సహా అన్ని విషయాలపై బుధవారం మధ్యాహ్నం 3.00 గంటల నుండి గురువారం మధ్యాహ్నం 3.00 గంటల వరకు సమగ్ర చర్చ చేపట్టేందుకు కేంద్రం సిద్ధంగా ఉందని అన్నారు. “ఈరోజు మధ్యాహ్నం 2.00 గంటల లోపు ప్రతిపక్ష?లు లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాకు లిఖితపూర్వకంగా సమాచారం ఇస్తే, ఈ రోజు మధ్యాహ్నం 3.00 గంటల నుండి గురువారంమధ్యాహ్నం 3.00 గంటల వరకు చర్చను చేపట్టవచ్చు. చర్చ మొదలైతే, గురువారం మధ్యాహ్నం 3.00గంటలకు నేను సమాధానం ఇస్తాను” అని హోంమంత్రి పేర్కొన్నారు. పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ప్రారంభమైనప్పటి నుండి తాను సభకు వస్తున్నానని, తనకు కేటాయించిన చాంబర్‌లో కూర్చుంటున్నానని అన్నారు. తాను స్వయంగా కూర్చుని, అన్ని అంశాలను నమోదు చేసుకుని సమాధానం ఇస్తానని అన్నారు. దీంతో దేశ ప్రజలకు అన్నీ స్పష్టంగా అర్థమవుతాయని చెప్పారు. అమిత్‌షా ప్రకటనపై లోక్‌సభ ప్రతిపక్ష? నేత రాహుల్‌గాంధీ ధీటుగా సమాధానమిచ్చారు. కేంద్ర హోంమంత్రి ‘అభూతకల్పనలు’ లేదా ‘ఉపన్యాసాల’ పట్ల తమకు ఆసక్తి లేదని రాహుల్ గాంధీ స్పష్టం చేశారు. చర్చ జరిపే ప్రతిపాదనను ఆయన తిరస్కరించారు. తాను పదేపదే “మనం” అని అన్నప్పుడల్లా దేశ యువత గురించి ప్రస్తావిస్తున్నానని అన్నారు. విద్యార్థులపై ఎవరు కాల్పులు జరిపారు?, లాటీలు, మేకులు ఉన్న కర్రలతో విద్యార్థులను కొట్టాలని ఎవరు ఆదేశించారు?. మన పిల్లలపై కాల్పులు జరపమని అమిత్‌షా ఆదేశించారా, ఒక వేళ ఆదేశించి ఉంటే ఆయన రాజీనామా చేయాలని అన్నారు. కేంద్ర హోంమంత్రికి ఆ ధైర్యం లేదని, ఆయన సభకు రాలేకపోతున్నారని ఎద్దేవా చేశారు. పార్లమెంట్ ఉభయ సభలు బుధవారం మధ్యాహ్నం 2.00 గంటల వరకు వాయిదా పడ్డాయి. విద్యార్థులపై పోలీసుల చర్యలపై కేంద్ర హోంమంత్రి సమాధానమివ్వాలని ప్రతిపక్ష?లు డిమాండ్ చేస్తున్న సంగతి తెలిసిందే.

## ముంబయిలో విరిగిపడిన కొండచరియలు.. ఏడుగురు మృతి

ముంబయి : మహారాష్ట్ర రాజధాని ముంబయిలో కొండచరియలు విరిగిపడిన ప్రమాదంలో ఏడుగురు మరణించారు. బుధవారం తెల్లవారుజామున 3.48 గంటల సమయంలో ముంబయి తూర్పు శివారులోని కుర్లా ప్రాంతంలో ఈఘటన జరిగింది. ఈ ప్రమాదంలో నలుగురు గాయపడగా, మరో ఆరుగురు శిథిలాల కింద చిక్కుకుపోయినట్లు అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్‌డిఆర్ఎఫ్, సుమారు 50 మంది బృహన్ ముంబయి మునిసిపల్ కార్పోరేషన్ (బిఎంసి) సిబ్బంది సహాయక చర్యలు చేపడుతున్నారు. గాయపడిన వారిని ఆస్పత్రికి తరలించారు. సుమారు 6నుండి 8మంది కొండచరియల కింద చిక్కుకుపోయి ఉండవచ్చని డిజిపి తెలిపారు. భారీ వర్షాల కారణంగా కొండచరియలు విరిగిపడ్డాయని అన్నారు.

## కేంద్రం గడువు విధించడం ‘అప్రజాస్వామికం’ : అఖిలేష్ యాదవ్



న్యూఢిల్లీ : పార్లమెంటులో తమ స్పందనకు కేంద్రప్రభుత్వం గడువు విధించడంపై ‘అప్రజాస్వామికం’ అని సమాజ్ వాది పార్టీ అధ్యక్ష?డు అఖిలేష్ యాదవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ చర్య ప్రజాస్వామ్య విరుద్ధమని, సమాధానమివ్వడానికి బదులుగా ‘డొల్ల ప్రకటనలు’ ఇచ్చేందుకు యత్నించడమేనని అభివర్ణించారు. కేంద్రం రాజ్యాంగ బా ధ్యతల నుండి తప్పించుకునేందుకు యత్నిస్తోందని అన్నారు. వర్షాకాల సమావేశాలను అకాలంగా ముగించడానికి బిజెపి కేవలం ఒక మార్గం కోసం వెతుకుతోందని అన్నారు. బాధ్యత, జవాబుదారీనతం అనేవి కాలపరిమితితో ఉండవని అన్నారు. రాజకీయ వాక్చాతుర్యం కంటే ప్రజలు కచ్చితమైన చర్యలను కోరుకుంటున్నారని అఖిలేష్ యాదవ్ వ్యాఖ్యానించారు. ప్రసంగాలు వినే దశలో దేశం లేదని అన్నారు. అమిత్‌షా ప్రకటనపై కాంగ్రెస్ ఎంపి ప్రియాంక గాంధీ ఆశ్చర్యం వ్యక్తం చేశారు. “అమిత్ షా సభకు వచ్చారా, సభలో ఆయన మీతో ఇలా అన్నారా” అని మీడియాను ప్రశ్నించారు. విద్యార్థులపై లాఠీచార్జ్‌కు, పెల్లెట్ గన్స్, టియర్‌గ్యాస్ ప్రయోగించడంపై అమిత్‌షా సమాధానమివ్వాలనే తమ వైఖరి స్పష్టమని మరో కాంగ్రెస్ ఎంపి ప్రణితి షిండే అన్నారు.

## సంపాదకీయం

# అనుమానాస్పద మరణాలు

వారం రోజుల్లో ముగ్గురు విద్యార్థినులు రాష్ట్రంలోని వేర్వేరు ప్రాంతాల్లో వేర్వేరు ఘోరాలకు బలి కావడం ఎంతటి పాషాణ హృదయులనైనా కలచివేస్తుంది. ఆ దుర్ఘటనలు అనుమానాస్పద మరణాలని అవి జరిగిన తీరును బట్టి తెలుస్తుంది. ఆ కిరాతకాలు రాష్ట్ర ప్రభుత్వాన్ని, అది నడిపిస్తున్న పోలీస్ వ్యవస్థను ఇసుమంతైనా కదిలించకపోవడం ఆందోళన కలిగిస్తుంది. స్త్రీల వంక ఎవరైనా తప్పుగా చూస్తే చాలు అదే వారికి చివరి రోజవుతుందని పదే పదే హెచ్చరించే వారి పాలనలోనే యువతుల జీవితాలను అర్థంతరంగా చిదిమేస్తున్న దారుణాలు పరంపరగా చోటు చేసుకుంటున్నాయి. కర్నూలు ప్రభుత్వ మెడికల్ కళాశాలలో మెరిట్‌లో ఎంబిబిఎస్ పూర్తి చేసి తదుపరి పిజి చదివేందుకు రాజమహేంద్రవరం మెడికల్ కాలేజీలో చేరిన డాక్టర్ ప్రియాంక దుర్మార్గపు హత్యపై సిసి కెమెరా ఫుటేజి ప్రసారాలు లోకాన్ని అత్యంత దిగ్భ్రమ కలిగించాయి. తన స్నేహితునితో కలిసి ఈ నెల 3న మాల్‌లో సినిమా చూసి బయటకు వెళుతుండగా ఇద్దరు యువకులు తమ కారుతో మూడుసార్లు బైక్‌ను ఢీకొట్టి అంతటితో ఆగకుండా ప్రియాంక తలపై కారును పోనిచ్చి దర్జాగా కారు నడుపుకుంటూ వెళ్లిపోయారు. తీవ్ర గాయాలతో హైదరాబాద్‌లోని ఆస్పత్రిలో వారం రోజులు మృత్యువుతో పోరాడి ఆదివారం తుది శ్వాస విడిచింది. డాక్టరై పది మందికి వైద్య సేవ చేస్తుందని కలలు కన్న కన్నవారి వేదన చెప్పనలవి కానిది. కాగా ఈ కేసులో ఖాకీలు అవలంబించిన తీరు అభ్యంతరకరంగా ఉంది. నిందితుల్లో చంపాలన్న ఉద్దేశం సిసి కెమెరాలలో స్పష్టంగా కనిపిస్తున్నా మోపిన సెక్షన్లను చూస్తే నిందితులను రక్షించే ఎత్తు ఉందన్న అనుమానాలు కలుగుతున్నాయి. మద్యం మత్తులో కాకతాళీయంగాజరిగిన యాక్సిడెంట్‌గా చిత్రీకరించే కుట్ర సాక్షాత్కరిస్తోంది. ప్రియాంక తండ్రి ఆరోపించినట్లు రాజకీయ జోక్యం ఉందన్న అనుమానాలకు బలం చేకూరుస్తుంది. పల్నాడు జిల్లా కారంపూడిలో ప్రేమ, పెళ్లి పేరిట సహచర విద్యార్థినిని హత్య చేసి, ఆపై పెట్రోలు పోసి హతమార్చిన ఘాతుకం ఆడబిడ్డలను, కన్న తల్లిదండ్రులను బెంబేలెత్తిస్తుంది. ఇంజనీరింగ్ చదువుతున్న 24 ఏళ్ల హసీనా యాస్మిన్‌ను స్నేహితునిగా చెప్పుకుంటున్న బాల సైదులు మాట్లాడుకుందామని మాయ మాటలు చెప్పి తీసుకెళ్లి నిర్దాక్షిణంగా కడతేర్చాడు. తన కుమార్తె కనిపించట్లేదని యాస్మిన్‌ను నిందితుడు కారంపూడికి తీసికెళ్లిన మరుసటి రోజునే పోలీస్ స్టేషన్‌లో తండ్రి ఫిర్యాదు చేశారు. పోలీసులు పట్టించుకోలేదు. కొన్ని రోజుల అనంతరం కాలిన స్థితిలో మృత దేహాన్ని కనుగొని కేసులు, ఎంక్వయిరీల వంటి తంతు చేపట్టారు. ఈ ఘటనలోనూ రక్షక భటుల ఉదాసీనత కొట్టొచ్చినట్లు కనిపిస్తుంది. గుంటూరులో రోడ్డు ప్రమాదంలో విజయవాడ ట్రాఫిక్ డిసిపి కుమార్తె ఆసిఫా మృతి కలకలం సృష్టించింది. ఆదివారం సెలవు కావడంతో చీరాల బీచ్‌కు స్నేహితులతో కారులో బయలు దేరగా, ఆమె ప్రయాణిస్తున్న కారును లారీ ఢీకొనడంతో ఘోర ప్రమాదం సంభవించింది. కారులో ఉన్న 23 సంవత్సరాల విద్యార్థిని ఆసిఫా తలకు తీవ్ర గాయమై మరణించారు. ప్రమాదం జరిగిన సీన్ పలు సందేహాలు కలిగిస్తోంది.

టిడిపి కూటమి ప్రభుత్వంలో వరుస ఘటనలు రాష్ట్ర పోలీస్ వ్యవస్థ ప్రతిష్టను దిగజార్చేవి. మహిళలకు, ఆడ పిల్లలకు, చిన్నారులకు, సమాజంలోని అట్టడుగు తరగతులైన ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీ, ఇతర పేదల రక్షణకు భరోసా కల్పించాల్సిన పోలీసింగ్ అవినీతి, అక్రమాలు, ప్రభుత్వాధీశుల ప్రాపకం వెంట పరుగులు తీయడమే అమాంబాపతు అనర్థాలకు, అన్ని వైఫల్యాలకు ప్రధాన హేతువు. వ్యవస్థలో రాజకీయ జోక్యం సరేసరి. ఇటీవలి ఘటనల్లో నిందితులు కొందరు ప్రతిపక్ష పార్టీ అనుయాయులున్నారన్న సమాచారం మరికొన్ని సందేహాలకు తావిస్తోంది. పోలీస్ వ్యవస్థలో కరడు కడుతున్న ఈ ధోరణి మారకపోతే ఏలికలు శాంతి, భద్రతలపై ఎంతగా గొంతు చించుకున్నా నేరాలు ఆగవు. బాధితులకు సరైన న్యాయం జరగదు. గుంటూరులో మహిళపై కీచకపర్వం, నంద్యాలలో మహిళ లాకప్ మరణం విజయవాడలో పోలీస్ స్టేషన్‌లో సాయికృష్ణ హత్య పోలీసుల వైఫల్యాల్లో కొన్ని. నేరస్తులను వెనకేసుకొచ్చే విధానం ప్రభుత్వ పెద్దల్లో పోవాలి. నేరం చేసిన వారికి శిక్ష పడుతుందన్న భయాన్ని పాదుకొల్పాలి. నేరస్తులైనాసరే తమ వారిని వదిలేసి ప్రతిపక్షాలపై, ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రశ్నించే వారిపై, ఏ అండ లేని వారిపై ప్రతాపం చూపితే ప్రజల్లో ప్రభుత్వంపైనా, పోలీసులపైనా విశ్వాసం పోతుంది. ఆ పరిస్థితే వస్తే సమాజ నడకకు పెను ప్రమాదం. ?

# ఎంతకు తెగించార్రా..! రూ.30 వేల అప్పు కోసం 21 రోజుల పసికందు కిడ్నాప్..!

హైదరాబాద్:ఆగస్టు 12 (ప్రజాగళం ) హైదరాబాద్ నగర శివారులో అమానుష ఘటన వెలుగు చూసింది. తీసుకున్న అప్పు తీర్చలేదని పసికందుకు ఎత్తుకెళ్లారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని హనుమాన్ నగర్‌లో చోటు చేసుకున్న ఈ ఘటన తీవ్ర కలకలం రేపింది. కేవలం రూ. 30 వేల అప్పు తీసుకున్న వ్యవహారంలో ఓ కుటుంబానికి చెందిన 21 రోజుల పసిబాబును కొందరు వ్యక్తులు ఇంటి నుంచి ఎత్తుకెళ్లిన ఘటన స్థానికంగా సంచలనంగా మారింది. హైదరాబాద్ నగర శివారులో అమానుష ఘటన వెలుగు చూసింది. తీసుకున్న అప్పు తీర్చలేదని పసికందుకు ఎత్తుకెళ్లారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని హనుమాన్ నగర్‌లో చోటు చేసుకున్న ఈ ఘటన తీవ్ర కలకలం రేపింది. కేవలం రూ. 30 వేల అప్పు తీసుకున్న వ్యవహారంలో ఓ కుటుంబానికి చెందిన 21 రోజుల పసిబాబును కొందరు వ్యక్తులు ఇంటి నుంచి ఎత్తుకెళ్లిన ఘటన స్థానికంగా సంచలనంగా మారింది. సమాచారం అందుకున్న పోలీసులు వేగంగా స్పందించి రెండు గంటల్లోనే బాబును గుర్తించి తల్లి వద్దకు చేర్చారు. స్థానికుల కథనం ప్రకారం.. హనుమాన్ నగర్‌కు చెందిన అనిత, ఆమె భర్త రాఘవేందర్ ఆటో డ్రైవర్‌గా పనిచేస్తున్నారు. కుటుంబ అవసరాల కోసం హాఫీజ్‌పేట్‌లో ఇంటి పక్కన నివసించే మంజుల అనే మహిళ వద్ద రూ. 30 వేలు అప్పుగా తీసుకున్నట్లు సమాచారం. అప్పు తిరిగి చెల్లించే విషయంలో ఇరువర్గాల మధ్య వివాదం తలెత్తింది. ఈ క్రమంలో కొందరు వ్యక్తులు అనిత ఇంటికి వచ్చి ఆమెతో వాగ్వాదానికి దిగారు. అనంతరం ఇద్దరు మహిళలు, ఇద్దరు పురుషులు కలిసి ఆటోలో ఇంట్లో ఉన్న 21 రోజుల పసిబాబును తీసుకెళ్లినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. తన బిడ్డను తీసుకెళ్లొద్దంటూ అనిత వారి కాళ్లపై పడి వేడుకున్నప్పటికీ.. ఆమెను పక్కకు నెట్టివేసి బాబును తీసుకెళ్లారని ఆరోపించింది. పసిబాబును తీసుకెళ్లిన విషయం గమనించిన స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. దీంతో రాజేంద్రనగర్ పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. బాబును ఎక్కడికి తీసుకెళ్లారనే వివరాలపై ఆరా తీసి దర్యాప్తు ప్రారంభించారు. సీసీ కెమెరాలు, స్థానికుల నుంచి సేకరించిన సమాచారంతో పోలీసులు వేగంగా చర్యలు చేపట్టారు. దాదాపు రెండు గంటల్లోనే బాబును గుర్తించిన పోలీసులు.. అతడిని తిరిగి తీసుకొచ్చి తల్లికి అప్పగించారు. దీంతో కుటుంబ సభ్యులు ఊపిరిపీల్చుకున్నారు. అప్పు విషయంలో వివాదం ఉన్నప్పటికీ పసిబిడ్డను ఇలా తీసుకెళ్లడం ఏమిటని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు. పసిబిడ్డను బలవంతంగా తీసుకెళ్లిన ఘటనకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. కేవలం అప్పు వివాదం కారణంగా 21 రోజుల పసిబిడ్డను తీసుకెళ్లడం తీవ్ర ఆందోళనకు గురి చేస్తోంది.

# తెలంగాణ ఉపాధ్యాయుడికి అరుదైన గుర్తింపు..

హైదరాబాద్:ఆగస్టు 12 (ప్రజాగళం ) తెలుగు నేల సృజనకు సరిహద్దులు లేవు.. మన అక్షరాల పరిమళం ఎల్లలు దాటుతోంది. మన తెలుగు బాల సాహిత్యం ఇప్పుడు పొరుగు రాష్ట్రాల్లోనూ సగర్వంగా వీస్తోంది. ?తెలంగాణ మట్టిలో పుట్టిన ఉపాధ్యాయుడి కలం నుంచి జాలువారిన అద్భుతమైన కథకు పక్క రాష్ట్రంలో అరుదైన గౌరవం దక్కింది. నాణ్యమైన సాహిత్యానికి, చిన్నారులను ఆకట్టుకునే సృజనాత్మకతకు భాషా భేదాలు అడ్డుకావని నిరూపిస్తూ.. పొరుగు రాష్ట్ర విద్యాశాఖ ఈ కథను తమ పాఠ్యాంశంగా ఎంపిక చేసింది. ఇప్పుడు ఆ రాష్ట్రంలో వేలాది మంది పాఠశాల విద్యార్థులు మన తెలంగాణ గురువు రాసిన అమృతమైన కథను చదువుకోబోతున్నారు. నల్లగొండ జిల్లా డిండి మండలం కామేపల్లి ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ (మ్యాథ్స్)గా వడ్డేపల్లి వెంకటేష్ పనిచేస్తున్నారు. కొన్నేళ్లుగా బాల సాహిత్య రంగంలో సేవలందిస్తున్నారు. పిల్లల్లో సృజనాత్మకతను పెంపొందిస్తూ నిరంతరం కథలు, గేయాలు, పాటలు రాయడంతో పాటు కార్టూన్లు గీస్తూ ప్రత్యేక గుర్తింపు పొందారు. పిల్లల మనస్తత్వానికి అనుగుణంగా సులభమైన భాషలో కథలు రాయడం, కార్టూన్లు గీయడం ఆయన ప్రత్యేకత. చిన్నారులకు సులభతరంగా అర్థమయ్యే కథనాలు, విజ్ఞానాన్ని అందించడంతో పాటు నైతిక విలువలు నేర్పేలా బాలసాహిత్యాన్ని అందిస్తున్నారు. వెంకటేష్.. చిన్నారుల కోసం పిల్లల జాబిల్లి పేరుతో కథా సంకలనం రూపొందించారు. ఇందులోని తిమ్మప్ప- మామిడి టెంక కథ.. పర్యావరణ పరిరక్షణ ప్రాధాన్యతను తెలియజేసే ఈ కథ బాగా ప్రాచుర్యం పొందింది. దీంతో ఈ కథ పాఠకులను విశేషంగా ఆకట్టుకుంది. రెండేళ్ల క్రితం మహారాష్ట్ర పాఠ్యాంశాల ఎంపిక కమిటీ.. వెంకటేష్ రాసిన బాల సాహిత్యం, పుస్తకాలను పరిశీలించింది. ముఖ్యంగా వెంకటేష్ రాసిన ' పిల్లల జాబిల్లి' బాల కథల సంపుటిని పరిశీలించింది. మహారాష్ట్ర ప్రభుత్వం, తెలుగు భాషను అభ్యసిస్తున్న అక్కడి మూడో తరగతి విద్యార్థుల కోసం రూపొందించిన 'బాలభారతి' పాఠ్య పుస్తకంలో తిమ్మప్ప- మామిడి టెంక కథనాన్ని ఒక పాఠ్యాంశంగా చేర్చింది. తన కథను మహారాష్ట్ర ప్రభుత్వం తీసుకోవడం చాలా ఆనందాన్ని కలిగిందని వడ్డేపల్లి వెంకటేష్ అన్నారు. మహారాష్ట్ర ప్రభుత్వ పాఠ్యపుస్తక స్టేట్ బ్యూరో వారు మెయిల్ ద్వారా ఈ విషయాన్ని తెలియజేసారని ఆయన చెప్పారు. కథకు నగదుతో పాటు రాయల్టీ కూడా ఇచ్చారని వెంకటేష్ తెలిపారు. మరిన్ని అర్థవంతమైన, పిల్లలకు ఆసక్తికరమైన, నైతిక విలువలు నేర్పే బాలల కథలను మరిన్ని రాస్తానని వెంకటేష్ చెప్పారు. ఇటీవలే నల్లగొండకు చెందిన బాల సాహితీవేత్త కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి రాసిన 'ఊగుతున్న ఉయ్యాల' బాల గేయ సంపుటిలోని కంప్యూటర్ పిల్లలం' గేయాన్ని మహారాష్ట్ర ప్రభుత్వం నాలుగో తరగతి తెలుగు విద్యార్థులకు ఒక పాఠ్యాంశంగా చేర్చింది. దీంతో నల్లగొండ జిల్లాకు చెందిన ఉపాధ్యాయులు, వడ్డేపల్లి వెంకటేష్, కోమటిరెడ్డి బుచ్చిరెడ్డిల సృజనాత్మకతకు అరుదైన గుర్తింపు లభించడం పట్ల పలువురు విద్యావేత్తలు, సాహితీవేత్తలు అభినందిస్తున్నారు.

# మైనర్ బాలికను చిదిమేసిన కామాంధుడు..
# సంచలన తీర్పునిచ్చిన ఫాస్ట్ ట్రాక్ స్పెషల్ కోర్టు!

హైదరాబాద్:**ఆగస్టు 12 (ప్రజాగళం )** నేరానికి ఒడిగడితే చట్టం ఉక్కుపాదం మోపుతుందనడానికి ఈ తీర్పు మరొక ప్రబల నిదర్శనం. బాలికలపై జరిగే అకృత్యాలు, వేధింపుల పట్ల న్యాయస్థానాలు ఎంత కఠినంగా వ్యవహరిస్తాయో హైదరాబాద్ మహానగరంలోని ఫాస్ట్ ట్రాక్ స్పెషల్ కోర్టు వెలువరించినఈ సంచలన తీర్పు స్పష్టం చేస్తోందిమేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన తీవ్రమైన పోక్సో కేసులో నిందితుడిని దోషిగా తేలుస్తూ నేరేడ్‌మెట్ కోర్టు సంచలన తీర్పు ఇచ్చింది. సమాజంలో మైనర్ పిల్లల భద్రతకు ముప్పుగా మారే ఇటువంటి వికృత మనస్తత్వ కలిగిన వ్యక్తులకు ఈ తీర్పు ఒక హెచ్చరిక. మేడ్చల్ -- మల్కాజ్‌గిరి జిల్లా బోడుప్పల్‌బొల్లిగూడెంలో నివాసముంటున్న పెయింటర్ కళా జాన్ (45)అనే వ్యక్తి ఒక మైనర్ బాలికపై దారుణానికి ఒడిగట్టాడు. బాధితురాలి ఫిర్యాదు మేరకు మేడిపల్లి పోలీసులు పోక్సో చట్టంలోని కఠిన సెక్షన్ల ద్వారా కేసు నమోదు చేశారు. నేరేడ్‌మెట్‌లోని ఫాస్ట్ ట్రాక్ స్పెషల్ కోర్టు ఈ కేసు విచారణను అత్యంత వేగవంతంగా పూర్తి చేసింది. పోలీసులు పక్కా ఆధారాలతో నేరాన్ని నిరూపించారు.

నిందితుడి దారుణ వైఖరిని పరిగణనలోకి తీసుకుని, అతడికి 20 సంవత్సరాల కఠిన జైలు శిక్షతో పాటు, రూ. 2,000 జరిమానా విధిస్తూ న్యాయమూర్తి తీర్పునిచ్చారు. బాధిత బాలిక భవిష్యత్తు, పునరావాసాన్ని దృష్టిలో ఉంచుకుని కోర్టు రూ. 3,00,000పరిహారాన్ని కూడా మంజూరు చేసింది. కన్నపిల్లలను కంటికి రెప్పలా చూసుకోవా ల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఎంతైనా ఉందనడా నికి,అలాగే చిన్నారుల పట్ల తప్పుగా ప్రవర్తించే వారికి చట్టం ముందు రక్షణ ఉండదని చెప్పడానికి ఈ సంఘటన ఒక నిదర్శనం. పోలీసుల వేగవంతమైన దర్యాప్తు,న్యాయస్థానంఇచ్చిన ఈ వేగవంతమైన కఠిన తీర్పు పట్ల ప్రజలు, బాధిత కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# CEIR పోర్టల్ ద్వారా పోయిన మొబైల్ ఫోన్లు బాధితులకు అప్పగింత



ఆర్మూర్,**ఆగస్టు 12 (ప్రజాగళం )** ఆర్మూర్ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో సీఐ సత్యనారాయణ గౌడ్ ఆధ్వర్యంలో వివిధ సందర్భాల్లో పోయిన మొబైల్ ఫోన్లను CEIR పోర్టల్ ద్వారా పోలీసులు గుర్తించి సేకరించారు. ఈ మేరకు బుధవారం బాధితులకు మొత్తం 5 మొబైల్ ఫోన్లను పోలీసులు తిరిగి అప్పగించారు. పోలీసుల కృషితో రెండు సంవత్సరాల క్రితం పోయిన రెండు మొబైల్ ఫోన్లతో పాటు, ఏడాది లోపు కాలంలో పోయిన మరో మూడు మొబైల్ ఫోన్లను CEIR పోర్టల్ సహాయంతో గుర్తించి బాధితులకు అందజేశారు. మొబైల్ ఫోన్లు తిరిగి పొందిన బాధితులు పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు. పోయిన మొబైల్ ఫోన్లను గుర్తించడంలో జజు×= పోర్టల్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పోలీసులు తెలిపారు. మొబైల్ ఫోన్లు తిరిగి పొందిన బాధితులు: 1.అబ్దుల్ ఫరీద్ 2. పిట్ల గంగుబాయి 3. పల్లెపు రవి4. మహమ్మద్ అసిన్ పాషా 5. గంగామణి

# అంతర్రాష్ట్ర బైక్ దొంగతనాల ముఠా గుట్టురట్టు

ఆదిలాబాద్ జిల్లా, ఆగస్టు 12 : ఇచ్చోడ, ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్‌తో పాటు మహారాష్ట్ర పరిసర ప్రాంతాల్లో బైక్‌ల చోరీ. దొంగిలించిన వాహనాల నంబర్ ప్లేట్లు మార్చి విక్రయం. వివరాలను వెల్లడించిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, ఐపిఎస్

**వరుస బైక్ దొంగతనాలకు చెక్ పెట్టిన జిల్లా పోలీసులు.**
**5 గురు దొంగలు, 3 గురు దొంగ బండ్లు కొనుగోలు చేసిన వ్యక్తులు అరెస్ట్.**
**5 గురు దొంగలు, 23 మంది ద్విచక్ర వాహనాలు కొనుగోలు చేసిన వారిపై కేసులు నమోదు. -నిందితుల నుంచి 44 ద్విచక్ర వాహనాలు స్వాధీనం.**

అరెస్టు కాబడిన దొంగల వివరాలు

1. మారంపెల్లి అనిల్ (21), - సంజీవ్, చించోళి గ్రామం, ఇచ్చోడ మండలం.
2. షేక్ షబ్బీర్ (39), -మహమ్మద్, చించోళి గ్రామం.
3. షేక్ ముస్తాషాహిద్ (36), - షేక్ కరీం, కేశవపట్నం.
4. మహమ్మద్ జాకీర్ (55), - మహమ్మద్ అనీఫ్, సిరికొండ గ్రామం, మండలం.
5. మహమ్మద్ షఫీ (37), - అజీజ్, సిరికొండ గ్రామం.

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా, మహారాష్ట్ర పరిసర ప్రాంతాల్లో వరుస బైక్ దొంగతనాలకు పాల్పడుతున్న అంతర్రాష్ట్ర ముఠాను అరెస్టు చేసి వారి ఆటలను కట్టడి చేసినట్లు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. బుధవారం స్థానిక పోలీస్ హెడ్‌క్వార్టర్స్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కేసు వివరాలను వెల్లడించారు. ఇచ్చోడ పోలీస్ స్టేషన్ పరిధిలో జరుగుతున్న ద్విచక్ర వాహనాల దొంగతనాలపై ప్రత్యేక దృష్టి సారించిన పోలీసులు, సిసిటీవీ కెమెరాలు, సాంకేతిక ఆధారాలు, విశ్వసనీయ సమాచారం ఆధారంగా దర్యాప్తు చేపట్టారు. 06.08.2026న సాయంత్రం 5 గంటల ప్రాంతంలో శుభాష్ నగర్ కాలనీ, ఇచ్చోడకు చెందిన ధరాడే బాలాజీ, S/o విట్టల్ రావు ఇచ్చోడ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. 05.08.2026 రాత్రి తన ఇంటి ఆవరణలో పార్క్ చేసిన తన మోటార్ సైకిల్ గుర్తుతెలియని వ్యక్తులు దొంగిలించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. దీనిపై ఇచ్చోడ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. దర్యాప్తులో భాగంగా ఇచ్చోడ ఎస్‌హెచ్‌ఓ తన సిబ్బందితో కలిసి సాంకేతిక ఆధారాల ద్వారా నిందితులను గుర్తించి అదుపులోకి తీసుకుని విచారించారు. విచారణలో నిందితులు గత కొంతకాలంగా మరికొందరితో కలిసి ముఠాగా ఏర్పడి అక్రమంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో ఇచ్చోడ, ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్ జిల్లాలతో పాటు మహారాష్ట్ర పరిసర ప్రాంతాల్లో సుమారు 44 ద్విచక్ర వాహనాలను దొంగిలించినట్లు వెల్లడించారు.

దొంగిలించిన వాహనాల నంబర్ ప్లేట్లను మార్చి, ఇతరులకు విక్రయించి లాభం పొందినట్లు విచారణలో వెలుగులోకి వచ్చింది. నిందితుల సమాచారం మేరకు పోలీసులు 44 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు.

దొంగిలించిన వాహనాలను కొనుగోలు చేసిన గుండాల కేశవపట్నం గ్రామాలకు చెందిన నిందితుల వివరాలు

1. ముజాహిద్, - కరీమ్ -- కేశవపట్నం.(అరెస్టు)
2. ఇక్బాల్, - పీర్ మహమ్మద్ -- గుండాల. (అరెస్టు)
3. కరీం, - మహమ్మద్, కేశవపట్నం (అరెస్టు)

వీరిలో 3 మంది దొంగిలించిన వాహనాలను కొనుగోలు చేసినందుకు అరెస్టు చేయగా, మిగిలిన వారిపై కేసులు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు. ఇంకా సుమారు 20 మంది వాహనాలను కొనుగోలు చేసిన వారి వివరాలను పోలీసులు సేకరిస్తున్నారు. స్వాధీనం చేసుకున్న వాహనాల అసలు యజమానులను గుర్తించే ప్రక్రియ కొనసాగుతోంది అని, గతంలో జరిగిన ఇతర ద్విచక్ర వాహనాల దొంగతనాలపై కూడా పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. వాహన యజమానులు తమ ద్విచక్ర వాహనాలను సురక్షిత ప్రదేశాల్లో పార్క్ చేసి తప్పనిసరిగా తాళాలు వేయాలని, వీలైనంత వరకు సీసీటీవీ కెమెరాలు ఉన్న ప్రదేశాల్లోనే వాహనాలను పార్క్ చేయాలని ఎస్పీ సూచించారు. అనుమానాస్పద వ్యక్తులు లేదా కార్యకలాపాలు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ఇచ్చోడ పోలీసులు సాంకేతిక ఆధారాలతో చాకచక్యంగా దర్యాప్తు చేసి అంతర్రాష్ట్ర బైక్ దొంగతనాల ముఠాను పట్టుకుని 44 ద్విచక్ర వాహనాలను రికవరీ చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉట్నూర్ ఏఎస్పీ రుత్విక్ సాయి కొట్టే ఐపీఎస్, ఇచ్చోడ ఎస్‌హెచ్‌ఓ కె. నరేష్ కుమార్, సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ చంద్రశేఖర్, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రతి అక్షరం... ప్రజల పక్షం...
ప్రజాగళం
తెలుగు దినపత్రిక
గురువారం
13 -08-2026

# దివ్యాంగుల సంక్షేమంపై కేంద్ర మంత్రితో ఎంపీ అర్వింద్ భేటీ.



నిజామాబాద్ ఆగస్టు 12 (ప్రజాగళం ప్రతినిధి ) నిజామాబాద్ ఎంపీ అర్వింద్ ధర్మపురి కేంద్ర సామాజిక న్యాయం, సాధికారత శాఖ మంత్రి డా. వీరేంద్ర కుమార్‌ను బుధవారం న్యూఢిల్లీలో కలిశారు. నియోజకవర్గంలోని దివ్యాంగుల సంక్షేమం, సాధికారతపై చేపట్టాల్సిన చర్యలపై చర్చించారు. దివ్యాంగుల సమస్యలు, సంక్షేమ పథకాలు, సహాయక పరికరాల పంపిణీ, ప్రభుత్వ సేవల సులభతపై ఎంపీ వివరించారు. వీల్‌చైర్లు, వినికిడి పరికరాలు, కృత్రిమ అవయవాల కోసం అంచనా శిబిరాలు విస్తరించాలని కోరారు. విద్య, ఉపాధి, నైపుణ్యాభివృద్ధి అవకాశాలు పెంచడంతో పాటు ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు, ప్రజా ప్రదేశాల్లో అందుబాటు సౌకర్యాలు మెరుగుపరచాలని విజ్ఞప్తి చేశారు. నియోజకవర్గంలో కేంద్ర పథకాలు అర్హులందరికీ చేరేలా పనిచేస్తున్నామని ఎంపీ తెలిపారు. సహకారానికి కేంద్ర మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఎంపీ విజ్ఞప్తులపై కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందిస్తూ దివ్యాంగుల సంక్షేమానికి అవసరమైన పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.

# నగరంలో జాతీయ పతాకాల పంపిణీ.

## ప్రతి ఒక్కరూ తమ ఇంటిపై జాతీయ జెండాను ఎగరవేయాలని అర్బన్ ఎమ్మెల్యే పిలుపు.





నిజామాబాద్ సిటీ ఆగస్టు 12 (ప్రజాగళం ) దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పిలుపుమేరకు ప్రతి ఒక్కరూ త్రివర్ణ పతాకాలను తమ ఇంటిపై ఆవిష్కరించాలని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ తెలిపారు. నగరంలోని గాంధీ చౌక్ లో బుధవారం త్రివర్ణ పతాకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. భారత స్వాతంత్రానికి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఆజాతీకా అమృత్ మహోత్సవంలో భాగంగా ప్రధాని నరేంద్ర మోడీ 2022లో హారిక తిరంగా ప్రారంభించారన్నారు. ప్రతి ఇంటిపై జెండా ఎగరవేసి ప్రజల్లో దేశభక్తి జాతీయ జెండాపై వ్యక్తిగత అనుబంధాన్ని పెంచడం దీని ప్రధాన ఉద్దేశం అని పేర్కొన్నారు. 2022 ఆగస్టు 3న అప్పటి ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు ఢిల్లీలో ఎర్రకోట నుంచి ఇండియా గేట్ వరకు హర్ ఘర్ తిరంగా బైక్ ర్యాలీ ని నిర్వహించాలని గుర్తు చేశారు. కార్యక్రమంలో నాగోల్ల లక్ష్మీనారాయణ, బెల్లాల్ శశాంక్, ఎర్రం సుధీర్, బంటు రాము, బంటు ప్రీతి, శ్యామల, మల్కాయి మహేందర్, సునీత రాజు, బొబ్బిలి సువర్ణ వేణు, వైష్ణవి సుధా, ఇప్పకాయల సుమిత్ర కిషోర్, జ్యోతి మురళి, మోర్చాల నాయకులు పాల్గొన్నారు.

# రెంజల్ గ్రామంలో ఘనంగా హర్ ఘర్ తిరంగా.



నిజామాబాద్ సిటీ ఆగస్టు 12 (ప్రజాగళం): రెంజల్ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా యాత్ర ను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ యాత్రను రెంజల్ గ్రామ సర్పంచ్ తిరుపతి లలిత బుజ్జి, ఎంఈఓ ఆంజనేయులు, ఉపాధ్యాయ బృందం, అంగన్వాడీ టీచర్స్, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ తిరుపతి లలిత బుజ్జి మాట్లాడుతూ, హర్ ఘర్ తిరంగాతో ప్రతి ఒక్కరిలో దేశభక్తి పెంపొందుతుందని ఆమె అన్నారు. ప్రతి ఇంటిపైన జాతీయ జెండాను ఎగురవేసి తమ దేశభక్తిని చాటుకోవాలని సర్పంచ్ తిరుపతి లలిత పిలుపునిచ్చారు. ఈ యాత్ర సందర్భంగా జాతీయ జెండా ప్రాముఖ్యతను వివరించారు.

# కేజీబీవీ, రెసిడెన్షియల్ స్కూళ్లను సందర్శించిన కలెక్టర్.

నిజామాబాద్ ఆగస్టు 12 ( ప్రజాగళశ్రీప్రతినిధి) ఎడపల్లి మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ మైనార్టీ బాలికల విద్యాలయాన్ని, తెలంగాణ రెసిడెన్షియల్ స్కూల్,జూనియర్ కళాశాలలను కలెక్టర్ భవేష్ మిశ్రా బుధవారం సందర్శించారు. పాఠశాలల పరిసరాలను, కిచెన్, స్టోర్ రూమ్, తరగతి గదులను పరిశీలించారు. కేజీబీవీ పరిసరాలు పిచ్చి మొక్కలతో నిండి అపరిశుభ్రంగా ఉండడాన్ని గమనించిన కలెక్టర్, వెంటనే పరిసరాలను శుభ్రం చేయించాలని, వర్షపు నీరు నిలువ ఉండకుండా చూడాలని అన్నారు. సువిశాలమైన ఖాళీ స్థలం అందుబాటులో ఉన్నందున అన్ని వసతుల తోకూడిన క్రీడా మైదానంగా తీర్చిదిద్దాలని అధికారులను ఆదేశించారు. మధ్యాహ్న భోజనం నాణ్యతను తనిఖీ చేసి, మెనూ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం నాణ్యమైన పౌష్టిక ఆహారాన్ని అందించాలని, పాఠశాలల ప్రవేశ మార్గంలో ప్రధాన ద్వారం వద్ద అందరికీ కనిపించేలా మెనూ బోర్డును ప్రదర్శించాలని నిర్వాహకులను ఆదేశించారు. కేజీబీవీ లో బాలికల సంఖ్య తక్కువగా ఉండడాన్ని గమనించిన కలెక్టర్, ఇతర విద్యార్థినులకు ప్రవేశాలు కల్పించే విషయమై సంబంధిత రాష్ట్ర స్థాయి అధికారులతో మాట్లాడతానని అన్నారు. పాఠశాలలో కొనసాగుతున్న ప్రహరీ గోడ నిర్మాణం పనుల నాణ్యతను పరిశీలించారు. ఆర్.ఓ వాటర్ ప్లాంట్ నిరుపయోగంగా ఉండడాన్ని గమనించిన కలెక్టర్, జిల్లా వ్యాప్తంగా గల అన్ని



కేజీబీవీలలో ఆర్.ఓ ప్లాంట్లు, సోలార్ హీటర్లు వినియోగంలోకి తెచ్చేందుకు మరమ్మత్తులు చేయించాలని అధికారులను ఆదేశించారు. రెసిడెన్షియల్ కళాశాల ఆవరణలో వరి ధాన్యం, ఇతర కూరగాయలను సాగు చేస్తుండడాన్ని గమనించిన కలెక్టర్ నిర్వాహకులను అభినందించారు. బాలికల ఆరోగ్యాల పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. అనంతరం పదవ తరగతి క్లాస్ రూమ్ లను ను సందర్శించి, విద్యార్థినులకు ఆంగ్లం సబ్జెక్ట్ లో పాఠాలు బోధించారు. పలు ప్రశ్నలు వేస్తూ వారి అభ్యాసన సామర్థ్యాన్ని అంచనా వేశారు. తన వెంట తెచ్చిన బహుమతులను అందించారు. చక్కగా చదువుకోవాలని, తల్లిదండ్రులకు, గురువులకు మంచి పేరు తేవాలని విద్యార్థినులకు ప్రేరణ కల్పించారు. కలెక్టర్ వెంట స్థానిక తహసీల్దార్ దత్తాత్రి, ఎంఈఓ గాలప్ప, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ దీపిక, రెసిడెన్షియల్ స్కూల్ సహాయ ప్రిన్సిపాల్ సురేఖ తదితరులు ఉన్నారు.

# బోధన్ సమీక్ష సమావేశంలో సీపీ సాయి చైతన్య.

నిజామాబాద్ క్రైమ్ ఆగస్టు 12 (ప్రజాగళం ) శాంతి భద్రతల పరిరక్షణలో నిర్లక్ష్యాన్ని సహించబోమని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య హెచ్చరించారు. ఈ మేరకు బోధన్ డివిజన్ పరిధిలో నేరాల నియంత్రణ పై సమీక్ష సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ సాయి చైతన్య మాట్లాడుతూ,రాష్ట్ర డీజీపీ ఆదేశాల మేరకు డ్రగ్స్, గంజాయి నిర్మూలన కోసం ప్రత్యేక దాడులు కొనసాగించాలని , అక్రమ రవాణాలో పాల్గొనే వారిపై పీడీ యాక్ట్ వంటి కఠిన చట్టాల కింద చర్యలు తీసుకోవాలని కమిషనర్ పేర్కొన్నారు. సైబర్ నేరాలపై ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని , ఆన్‌లైన్ మోసాలకు గురైన బాధితులకు వెంటనే స్పందించి సహాయం అందించాలని తెలిపారు. మహిళల భద్రతపై అధిక ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన సూచించారు.

సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు , రెచ్చగొట్టే పోస్టులపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. నిజామాబాద్ డివిజన్ పరిధిలో నమోదైన వివిధ రకాల కేసులపై సమగ్ర సమీక్ష నిర్వహించారు. ముఖ్యంగా హత్య , హత్యాయత్నం , చోరీలు , మహిళలపై నేరాలు , సైబర్ మోసాలు , డ్రగ్స్, గంజాయి అక్రమ రవాణా , పేకాట , గుట్కా అక్రమ వ్యాపారం వంటి కేసులపై ప్రత్యేకంగా చర్చిం చారు. పెండింగ్‌లో ఉన్న కేసులను వేగవంతంగా పూర్తి చేసి బాధితులకు త్వరిత న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. నేరస్తుల కదలికలపై నిరంతర నిఘా ఉంచాలని , రౌడీషీటర్లు , పాత నేరస్తులు , బెయిల్‌పై విడుదలైన వారిపై ప్రత్యేక పర్యవేక్షణ కొనసాగించాలని సూచించారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో రాత్రి పహారా వ్యవస్థను మరింత బలోపేతం చేసి , అనుమానాస్పద వ్యక్తులు మరియు వాహనాల తనిఖీలను కట్టుదిట్టంగా నిర్వహించాలని తెలిపారు. మహిళల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని , షీ టీమ్స్ , ఈగల్ టీమ్స్ , చీతా ఫోర్స్ వంటి ప్రత్యేక బృందాలు మరింత సమర్థవంతంగా పనిచేయాలని ఆదేశించారు. విద్యాసంస్థలు , బస్టాండ్లు , రైల్వే స్టేషన్లు, జనసంచారం ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో పర్యవేక్షణ పెంచాలని సూచించారు. పేకాట , గుట్కా , ఇసుక, ఇతర అక్రమ వ్యాపారాలపై నిరంతర దాడులు నిర్వహించాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్లలో ప్రజలకు స్నేహపూర్వక వాతావరణం కల్పించాలని , ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని సూచించారు.

రిసెప్షన్ నిర్వహణ , రికార్డుల నిర్వహణ, స్టేషన్ పరిశుభ్రత, సిబ్బంది క్రమశిక్షణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు. సీసీ కెమెరాల వినియోగాన్ని మరింత విస్తరించి , నేరాల నియంత్రణలో సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా ఉపయోగించాలని అధికారులకు సూచించారు. శాంతిభద్రతల పరిరక్షణలో ఎలాంటి నిర్లక్ష్యం సహించబోమని, ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టే విధంగా ప్రతి పోలీస్ అధికారి బాధ్యతాయుతంగా పనిచేయాలని పోలీస్ కమిషనర్ సూచించారు. ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకొని , రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక దృష్టి పెట్టాలని ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న ప్రాంతాలలో బ్లాక్ స్పాట్లను గుర్తించి , సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. హైవే రోడ్డులను కలుపుతూ ఉండేటటువంటి లింకు రోడ్లకు స్పీడ్ బ్రేకర్లు వేయించడం , రోడ్డుకు అడ్డుగా ఉన్న పొదలను తొలగించే విధముగా చూడాలని అన్నారు. రోడ్డు ఇంజనీరింగ్ లోపాలు ఉన్నట్లయితే నేషనల్ హైవే, స్టేట్ హైవే అథారిటీ ఇతర సంబంధిత అధికారులతో సమన్వయంతో ప్రమాదాల నివారణకు కృషి చేయాలని సూచించారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా ప్రతి రోజు మీ పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ లు నిర్వహించాలని ,ఓవర్ స్పీడ్ , త్రిబుల్ డ్రైవింగ్ , మైనర్లు వాహనాలు నడుపుట లాంటి వాటిపై ప్రత్యేక దృష్టి పెట్టి స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రజలలో రోడ్డు భద్రత నిబంధనల గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. డయల్ 112 గురించి ప్రజల వద్దకు చేరే విధంగా అనుక్షణం కృషి చేయాలన్నారు. రాబోయే పండుగల నేపథ్యంలో బందోబస్తు ఏర్పాట్లను పటిష్టంగా నిర్వహించాలని , వాహనాల తనిఖీలు 24/7 తనిఖీలు చేయాలని , వాహనాల తనిఖీలు సమయంలో సిబ్బంది అలసత్వం పనికిరా దని తెలిపారు. సీ.ఐ లు, ఎస్హెచ్ఓలు, ఎస్సై , ఐటి కోర్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఈ సమీక్ష సమావేశంలో బోధన్ ఎసిపి శ్రీనివాస్, సీసీఆర్బి ఏసీపీ గురునాయుడు,సీసీఆర్బి ఇన్స్పెక్టర్ అంజయ్య, సిఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

# ఉరివేసుకొని 5వ తరగతి బాలిక ఆత్మహత్య..

ఆదిలాబాద్ జిల్లా గుడిహత్నూర్ మండలం సీతాగొంది గ్రామంలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. 5వ తరగతి చదువుతున్న 11 ఏళ్ల బాలిక ఇంట్లో ఎవరూ లేని సమయంలో చున్నీతో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది.? స్థానికుల సమాచారంతో ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

11 ఏళ్ల బాలిక ఇంట్లో ఎవరూ లేని సమయంలో చున్నీతో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన ఆదిలాబాద్ జిల్లాలో వెలుగు చూసింది. వివరాల్లోకి వెళ్తే.. మైనారిటీ హాస్టల్‌లో 5వ తరగతి చదువుతున్న బాలికను, రేషన్ కార్డులో వఖ్జ చేయించడం కోసం పది రోజుల క్రితం ఆమె తల్లి ఇంటికి తీసుకువచ్చింది. అయితే బాలిక తిరిగి హాస్టల్‌కు వెళ్లేందుకు ససేమీరా అంది. ఇంటి దగ్గరే ఉంటానంటూ మారం చేయడంతో తల్లి సరేనంది. మరుసటి రోజు సైతం బాలిక అస్సలు హాస్టల్ కు వెళ్లడం ఇష్టం లేదనీ చెప్పడంతో తప్పని పరిస్థితుల్లో కూతురిని హాస్టల్ నుండి మాన్పించి టీసీ తీసుకురావడానికి తల్లి హాస్టల్‌కు వెళ్ళింది.? అయితే తనకు టీసీ ఇస్తారో ఇవ్వరో.. టీసీ ఇవ్వకపోతే మళ్లీ ఎక్కడ హాస్టల్‌కు వెళ్లాల్సి వస్తుందోనన్న భయంతో బాలిక ఇంట్లో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంది. ఈ ఘటనపై బాలిక తల్లి పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. బాలిక మృతికి హాస్టల్ భయమే కారణమా.. హాస్టల్ లో ఉండేందుకు బాలిక ఎందుకు ససేమీరా అంది.. ఇంకా ఏమైనా కారణాలు ఉన్నాయ అన్న విషయంలో విచారణ జరుపుతున్నట్టు తెలిపారు గుడిహత్నూర్ ఎస్సై శ్రీకాంత్.



ప్రతి అక్షరం... ప్రజల పక్షం...
ప్రజాగళం
తెలుగు దినపత్రిక
గురువారం
13 -08-2026



## ఫీజుల బకాయిలను వెంటనే విడుదల చేయాలి... బీజేవైఎం బోధన్ పట్టణ అధ్యక్షుడు ఏనుగంటి గౌతమ్ గౌడ్ డిమాండ్...

బోధన్ ప్రతినిధి,ఆగస్టు 12: (ప్రజా గళం) "ఫీజుల బకాయి,బీజేపీ లడాయి"కార్యక్రమంలో భాగం గా బోధన్ నియోజకవర్గ బీజేవైఎం,బోధన్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఉషోదయ డిగ్రీ కళాశాలలో కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా బీజేవైఎం బోధన్ పట్ట ణ అధ్యక్షుడు ఎనుగంటి గౌతమ్ గౌడ్ మాట్లాడుతూ.. విద్యార్థులకు సంబంధించిన సుమారు రూ.15 వేల కోట్ల పెండింగ్ ఫీజు బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.సుమారు 40 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడ వద్దని హెచ్చరించారు.ఫీజు బకాయిలను విడుదల చేయాలని కోరుతున్న కళాశాల యాజమాన్యాలను బెదిరింపులకు గురిచేస్తూ రాజకీయాలు చేయడం సరికాదన్నారు.విద్యార్థులు,యువత సమస్యలను పట్టించుకోకపోతే రాబోయే ఎన్నికల్లో ప్రజలు తగిన సమాధానం చెబుతారని హెచ్చరించారు.ఈ కార్యక్ర మంలో బీజేవైఎం రాష్ట్ర కోశాధికారి విజయ్ కృష్ణ, ఇందూర్ బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు వంశీ గౌడ్, డింపుల్,రెంజల్ మండల అధ్యక్షుడు అజయ్,ఎడపల్లి మండల అధ్యక్షుడు సాయి,కిరణ్,రాజు,శ్రీకాంత్, భాస్కర్,వెంకట్,ఆకాష్,అరుణ్,బీజేవైఎం కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పెన్షన్ లో కోత నిలుపు చేయండి




నిజామాబాద్, ఆగస్ట్ 12, ప్రజాగళం: ప్రవేటు, కార్పోరేట్ ఆసుపత్రులతో ఒప్పందం చేసుకోకుండానే గత మూడు నెలలుగా పెన్షన్ లో 1.5 శాతం కోత విధించటాన్ని తెలంగాణ ఆల్ పెన్షనర్డ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ నిజామాబాద్ జిల్లా శాఖ బుధవారం పెన్షనర్స్ భవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తీవ్రంగా ఖండించారు. ఉద్యోగుల నుండి పెన్షనర్ల నుండి దాదాపు 250 కోట్ల రూపాయలు ఈ మూడు నెలల్లో వసూలు చేసి ఇప్పటికీ కూడా నగదు రహిత వైద్యం అందించకపోవడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని గౌరవాధ్యక్షులు కే రామ్మోహన్రావు ఆరోపించారు. ఆరు నెలల నుంచి ఇదిగో హెల్త్ కార్డు అదిగో హెల్త్ కార్డులు అంటూ పెన్షనర్లను తిప్పుతున్నారే తప్ప కార్డ్స్ మాత్రం జారీ చేయలేదని జిల్లా అధ్యక్షులు శిర్ప హనుమాన్లు ఆరోపించారు. ఎంపానల్డ్ ఆసుపత్రుల అంగీకారం పొంది , కార్డులు జారీ చేయనంత కాలం పెన్షన్ లో కోత విధించటం నిలిపివేయాలని జిల్లా ప్రధాన కార్యదర్శి ఈవిల్ నారాయణ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ విలేకరుల సమావేశంలో జిల్లా నాయకులు ప్రసాదరావు, పురుషోత్తం రావు, చంద్రశేఖర్, రాజేశ్వర్, సాంబశివరావు, లంకా ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యకరమైన జీవితం కోసం పాటుపడదాం.

- ఎయిడ్స్ పై రెండు నెలల పాటు అవగాహన.
- ర్యాలీని ప్రారంభించిన అదనపు కలెక్టర్ భుజంగరావు.



నిజామాబాద్ వైద్య విభాగం ఆగస్టు 12 (ప్రజా గళం ) ప్రతి ఒక్కరూ ఆరోగ్యకరమైన జీవితం కోసం పాటుపడాలని అదనపు కలెక్టర్ భుజంగరావు సూచించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖలోని ఎయిడ్స్ విభాగం ఆధ్వర్యంలో రెండు నెలల పాటు జరిగే అవగాహన కార్యక్రమాన్ని జిల్లా అదనపు కలెక్టర్ భుజంగరావు బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ ఆరోగ్యకరమైన జీవితాన్ని కలిగి ఉండాలని అన్నారు. బుధవారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలో అదనపు కలెక్టర్ ఛాంబర్ లో ఎయిడ్స్ పై ఐఈసీ తీవ్రతరమైన విజ్ఞాన సమాచారం- అవగాహన కార్యక్రమాన్ని డిఎంహెచ్ఓ డాక్టర్ బి రాజశ్రీ ప్రమాదకర పరిస్థితిని తెలుసుకునే క్యూఆర్ కోడ్ (దీతీమ్ఘని టతీవవ ఖ్ఖజూ)పోస్టర్ ను ఆవిష్కరించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ప్రభుత్వ ఆదేశానుసారం హెచ్ఐవి, ఎయిడ్స్ నివారణలో భాగంగా... ఈ విస్తృత ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు తెలిపారు.ప్రతి ఒక్కరూ ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపాలని ఎటువంటి వ్యాధులు రాకుండా జాగ్రత్త పడాలని అన్నారు. జిల్లాలో ఈ కార్యక్రమం రెండు నెలల పాటు కొనసాగుతుందని అన్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డా.రాజశ్రీ మాట్లాడుతూ ఈ కార్యక్రమము బుధవారం నాడు ప్రారంభమై రెండు నెలల పాటు జిల్లాలో కొనసాగుతుందని ఇందులో భాగంగా 200 కళాశాల, పాఠశాల విద్యార్థులకు , 200 ఎంపిక చేసిన గ్రామాలలో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. దీనిపై జిల్లా స్థాయి వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. యువత అవగాహన కొరకు బైక్ ర్యాలీని కూడా ఈ కార్యక్రమంలో భాగంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో డా. దేవి నాగేశ్వరి టిబి నియంత్రణ అధికారి, డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ సికందర్ నాయక్ ,ప్రోగ్రామ్ ఆఫీసర్స్ డాక్టర్ వెంకన్న, డాక్టర్ సుప్రియ,హెల్త్ ఎడ్యుకేటర్ గన్ పూర్ వెంకటేష్ , డీపీఎం సుధాకర్,సిపిఓ మోహిజ్ అహ్మద్ , సి ఎస్ ఓ నవీన్ స్నేహ సొసైటీ కార్యదర్శి సిద్దయ్య,,డిపిఓ విశాల, హెచ్ఈఓ గోవర్ధన్, నాగరాజు,వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది ,వివిధ స్వచ్ఛంద సంస్థలు స్నేహ సొసైటీ, వర్డు, పబ్లిక్ హెల్త్ ఫౌండేషన్ ఆఫ్ ఇండియా, వై ఆర్ జి నుండి సిబ్బంది పాల్గొన్నారు.

## అవసరాల ఆధారిత కనీస వేతనాన్ని నిర్ణయించాలి.

### కే.సూర్యం, TUCI రాష్ట్ర అధ్యక్షులు.




నిజామాబాద్, ఆగస్ట్ 12, ప్రజాగళం: ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టియుసిఐ) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని కోటగల్లిలో ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా టీయూసీఐ రాష్ట్ర అధ్యక్షులు కే.సూర్యం మాట్లాడుతూ కనీస వేతనాల సమస్య దేశంలోని ప్రతి కార్మికుడిని ప్రభావితం చేస్తుందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నోటిపై చేసిన చట్టబద్ధమైన కనీస వేతనాలు కార్మికులు, వారి కుటుంబాల వాస్తవ అవసరాలపై ఆధారపడి లేవన్నారు. తద్వారా లక్షలాది మంది కార్మికులు వారి కుటుంబ సభ్యులు గౌరవప్రద జీవన ప్రమాణాలను పొందలేకపోతున్నారన్నారు. చట్టబద్ధమైన కనీస వేతనం అనేది నిజమైన అవసరాల ఆధారిత కనీస వేతనంగా ఉండాలని టియుసిఐ డిమాండ్ చేస్తుందన్నారు. 1957లో జరిగిన 15వ ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్ నిర్దేశించిన శాస్త్రీయ నిబంధనలకు అనుగుణంగా, 1992లో సుప్రీంకోర్టు గుర్తించిన సూత్రాల ప్రకారం కనీస వేతనాలు నిర్ణయించాలన్నారు. కార్మికుడు జీవిత భాగస్వామి ఇద్దరు పిల్లలతో వారి బట్టలు పిల్లల విద్య, వైద్యం, వినోదం, పండుగలు తదితర ఖర్చులు, విద్యాపంలో తల్లిదండ్రుల పోషణ ఖర్చులు తీర్చుకునేలా వేతనాలు ఉండాలన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల నిజమైన అవసరాల ఆధారిత కనీస వేతనాన్ని నిర్ణయించాలని టియుసిఐ కోరుతుందన్నారు. మే 2026 లో ఉన్న రిటైల్ ధరల ఆధారంగా చట్టబద్ధమైన కనీస వేతనం నెలకు 39,373/– కోసం కార్మిక వర్గం ఉద్యమించాలని, ఈ డిమాండ్ తో ఈనెల 20న జరిగే ఆందోళనలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ ప్రెస్ మీట్ లో టియుసిఐ జిల్లా అధ్యక్షులు ఎం.నరేందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.సుధాకర్ జిల్లా ఉపాధ్యక్షులు ఎం.వెంకన్న, డి.రాజేశ్వర్, సహాయ కార్యదర్శి బి.కిషన్, జిల్లా నాయకులు బి.మురళి, డి.కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## శాంతి భద్రతల పరిరక్షణలో నిర్లక్ష్యాన్ని సహించేది లేదు.

సైబర్ నేరాల పట్ల ప్రజల్లో అవగాహన కల్పించాలి.
డయల్ 112 గురించి ముమ్మరంగా ప్రచారం చేయాలి.
బోధన్ సమీక్ష సమావేశంలో సీపీ సాయి చైతన్య.



నిజామాబాద్ క్రైమ్ ఆగస్టు 12 (ప్రజాగళం ) శాంతి భద్రతల పరిరక్షణలో నిర్లక్ష్యాన్ని సహించబోమని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య హెచ్చరించారు.ఈ మేరకు బోధన్ డివిజన్ పరిధిలో నేరాల నియంత్రణ పై సమీక్ష సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ సాయి చైతన్య మాట్లాడుతూ,రాష్ట్ర డీజీపీ ఆదేశాల మేరకు డ్రగ్స్, గంజాయి నిర్మూలన కోసం ప్రత్యేక దాడులు కొనసాగించాలని , అక్రమ రవాణాలో పాల్గొనే వారిపై పీడీ యాక్ట్ వంటి కఠిన చట్టాల కింద చర్యలు తీసుకోవాలని కమిషనర్ పేర్కొన్నారు.సైబర్ నేరాలపై ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని , ఆన్లైన్ మోసాలకు గురైన బాధితులకు వెంటనే స్పందించి సహాయం అందించాలని తెలిపారు. మహిళల భద్రతపై అధిక ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన సూచించారు. సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు , రెచ్చగొట్టే పోస్టులపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. నిజామాబాద్ డివిజన్ పరిధిలో నమోదైన వివిధ రకాల కేసులపై సమగ్ర సమీక్ష నిర్వహించారు. ముఖ్యంగా హత్య ,హత్యాయత్నం, చోరీలు, మహిళలపై నేరాలు, సైబర్ మోసాలు, డ్రగ్స్, గంజాయి అక్రమ రవాణా, పేకాట , గుట్కా అక్రమ వ్యాపారం వంటి కేసులపై ప్రత్యేకంగా చర్చించారు. పెండింగ్లో ఉన్న కేసులను వేగవంతంగా పూర్తి చేసి బాధితులకు త్వరిత న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. నేరస్తుల కదలికలపై నిరంతర నిఘా ఉంచాలని , రౌడీషీటర్లు , పాత నేరస్తులు , బెయిల్పై విడుదలైన వారిపై ప్రత్యేక పర్యవేక్షణ కొనసాగించాలని సూచించారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో రాత్రి పహారా వ్యవస్థను మరింత బలోపేతం చేసి , అనుమానాస్పద వ్యక్తులు మరియు వాహనాల తనిఖీలను కట్టుదిట్టంగా నిర్వహించాలని తెలిపారు.మహిళల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, షీ టీమ్స్ , ఈగల్ టీమ్స్ , చీతా ఫోర్స్ వంటి ప్రత్యేక బృందాలు మరింత సమర్థవంతంగా పనిచేయాలని ఆదేశించారు. విద్యాసంస్థలు , బస్టాండ్లు , రైల్వే స్టేషన్లు, జనసంచారం ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో పర్యవేక్షణ పెంచాలని సూచించారు. పేకాట , గుట్కా , ఇసుక, ఇతర అక్రమ వ్యాపారాలపై నిరంతర దాడులు నిర్వహించాలని ఆదేశించారు.పోలీస్ స్టేషన్లలో ప్రజలకు స్నేహపూర్వక వాతావరణం కల్పించాలని , ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని సూచించారు. రిసెప్షన్ నిర్వహణ , రికార్డుల నిర్వహణ , స్టేషన్ పరిశుభ్రత, సిబ్బంది క్రమశిక్షణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు. సీసీ కెమెరాల వినియోగాన్ని మరింత విస్తరించి , నేరాల నియంత్రణలో సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా ఉపయోగించాలని అధికారులకు సూచించారు. శాంతిభద్రతల పరిరక్షణలో ఎలాంటి నిర్లక్ష్యం సహించబోమని, ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టే విధంగా ప్రతి పోలీస్ అధికారి బాధ్యతాయుతంగా పనిచేయాలని పోలీస్ కమిషనర్ సూచించారు. ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకొని , రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక దృష్టి పెట్టాలని ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న ప్రాంతాలలో బ్లాక్ స్పాట్లను గుర్తించి , సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. హైవే రోడ్డులను కలుపుతూ ఉండేటటువంటి లింకు రోడ్లకు స్పీడ్ బ్రేకర్లు వేయించడం , రోడ్డుకు అడ్డుగా ఉన్న పొదలను తొలగించే విధముగా చూడాలని అన్నారు. రోడ్డు ఇంజనీరింగ్ లోపాలు ఉన్నట్లయితే నేషనల్ హైవే, స్టేట్ హైవే అథారిటీ ఇతర సంబంధిత అధికారులతో సమన్వయంతో ప్రమాదాల నివారణకు కృషి చేయాలని సూచించారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా ప్రతి రోజు మీ పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ లు నిర్వహించాలని , ఓవర్ స్పీడ్ , త్రిబుల్ డ్రైవింగ్ , మైనర్లు వాహనాలు నడుపుట లాంటి వాటిపై ప్రత్యేక దృష్టి పెట్టి స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రజలలో రోడ్డు భద్రత నిబంధనల గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. డయల్ 112 గురించి ప్రజల వద్దకు చేరే విధంగా అనుక్షణం కృషి చేయాలన్నారు. రాబోయే పండుగల నేపథ్యంలో బందోబస్తు ఏర్పాట్లను పటిష్టంగా నిర్వహించాలని , వాహనాల తనిఖీలు 24/7 తనిఖీలు చేయాలని , వాహనాల తనిఖీలు సమయంలో సిబ్బంది అలసత్వం పనికిరాదని తెలిపారు. సీ.ఐ లు, ఎస్హెచ్ఓలు, ఎస్సై , ఐటి కోర్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఈ సమీక్ష సమావేశంలో బోధన్ ఎసిపి శ్రీనివాస్, సీసీఆర్బి ఏసీపీ గురునాయుడు,సీసీఆర్బి ఇన్స్పెక్టర్ అంజయ్య, సిఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

## కావేరీ జల వివాదం

### విచారణ 17కు వాయిదా

న్యూఢిల్లీ : కావేరీ జల వివాదంపై విచారణను ఈ నెల 17కు సుప్రీంకోర్టు వాయిదా వేసింది. ఈ వివాదాన్ని విచారించాల్సిన ధర్మసనానికి నేతృత్వం వహిస్తున్న జస్టిస్ విక్రమ్ నాథ్ వైరల్ జ్వరంతో బాధపడుతుండటంతో ఈ వాయిదా నిర్ణయం తీసుకున్నారు. ఈ విషయాన్ని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ బుధవారం వెల్లడించారు. కబిని, కృష్ణరాజ సాగర జలాశయాల నుంచి కావేరీ నీటి విడుదల చేయాలని కర్ణాటక ప్రభుత్వాన్ని ఆదేశించాలని కోరుతూ సుప్రీంకోర్టును తమిళనాడు ప్రభుత్వం ఆశ్రయించిన సంగతి తెలిసిందే. ఈ పిటిషన్ను ఈ నెల 13కు అంటే గురువారానికి సుప్రీంకోర్టు విచారణ కోసం జాబితా చేసింది. కానీ జస్టిస్ విక్రమ్ నాథ్ అందుబాటులో లేకపోవడంతో విచారణను వాయిదా వేశారు. ఈ నెల 12లోపు 15 రోజుల పాటు 3500 క్యూసెక్కుల నీటిని విడుదల చేయాలని జూలై 30న కేంద్ర జల నిర్వహణ అథారిటీ (సిడబ్ల్యూఎంఎ) ఆదేశాలను అమలు చేయాలని కోరుతూ తమిళనాడు ఈ పిటిషన్ వేసింది. మెట్టూరు జలాశయంపై ఆధారపడి కావేరీ డెల్టాలోని సుమారు 14.913 లక్షల ఎకరాల (నికర విస్తీర్ణం) భూమి ఉందని, కర్ణాటక నీటిని విడుదల చేస్తేనే ఈ ఈ జలాశయం నిండుతుందని తమిళనాడు తెలిపింది. సుమారు నలభై లక్షల మంది రైతులు, కోటి మంది వ్యవసాయ కార్మికులు తమ జీవనోపాధి కోసం ప్రత్యక్షంగా, పరోక్షంగా మెట్టూరు నీటిపైనే ఆధారపడి ఉన్నారని తన పిటిషన్లో పేర్కొంది. కావేరీ నీటిని విడుదల చేయకపోవడం వలన తమిళనాడులోని తంజావూరు, తిరువారూరు, నాగపట్టణం, మైలాడుతురై, తిరుచిరాపల్లి వంటి జిల్లాల రైతులు తీవ్రంగా ప్రభావితమయ్యారని తమిళనాడు పేర్కొంది.

Printed, Published, and Owned by KOKKU RAVI KUMAR Editor: KOKKU RAVI KUMAR, Praja Galam Telugu Daily, C/O: Lazaras, Flat No: 206, 2nd Floor, Produturi Apartment, Road No: 11, Gangasthan Phase-2, Goopanpally, PO:Nizamabad Rs, DIST: Nizamabad, Telanagana-503003. Printed at: Swetha Offset printers, H. No: 2-10-91 & 92, Weekly Bazar, Boi gally, Nizamabad, Telanagan-503001 Email: info.krknews.ravi@gmail.com